అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# యంత్రం

-శాంతా సూరపు

రాత్రి మెల్లగా మూడవ జాములోకి జారుకుంటోంది.

'తీగెనై మల్లెలు పూచిన వేళ.. అల్లనా పూజకోమాల..'

ఏదీ నాలో ఒకప్పటి ఈ భావుకత...

నన్ను నేను చూసుకున్నాను. నెలలు నిండి తొణకని నిండు కుండలా ఉదరం...

మర్నాడు ఆపరేషన్ టేబుల్ మీద సిజేరియన్ చేస్తారు.

ఋతుస్రావం ఆగిందని నిర్ధారించుకున్న క్షణం నుండి స్త్రీలో సహజంగా ఉండవలసిన అనుభూతులకు భిన్నంగా ఈ మనుషుల్లోని స్వార్థాన్ని కడుపులో దాచుకుని ఏదో కృత్రిమాన్ని మోస్తోన్న అసహ్యభావం నాలో బాగా పేరుకుపోయింది.

అందుకేనేమో... నెలలు నిండినా సహజంగా మొదలయ్యే నొప్పులు రాలేదు. నర్సింగ్ హోంలో చేరితే నాలో పెరిగిన నా వాళ్ళ స్వార్థాన్ని కడుపుకోసి వెలికితెచ్చే ప్రపోజల్ కొచ్చారు డాక్టర్లు...

రాత్రంతా నిద్రలేదు... భయం కాదు... నిస్తేజం...నిరాసక్తత...నిర్వేదం... అన్నిటి కంటే బాధాకరమైన విషయం ఏ భావం లేకపోవటం...

నేనెందుకింత మెకానికల్‌గా ఉండిపోతున్నాను...?

మెల్లగా గతంలోకి జారుకున్నాను.

'ఇదీ సంబంధం చేసుకోదంట...'

అమ్మ చేసిన కంప్లయింట్‌కి ...

'వచ్చిన సంబంధాలన్నీ అలానే చేస్తుంది... దాని ఉద్దేశ్యం కనుక్కో...' చిరాకు పడ్డారు నాన్న.

'దీని మొహం... దీనికి ఉద్దేశ్యాలేమిటి...?' అమ్మ అలా కొట్టి పారెయ్యటం చూసి ఆశ్చర్యంతో పాటు ఉక్రోషం తన్నుకొచ్చింది.

కాలేజీ నుండి పీజీ కెదిగి పాతికేళ్ళు ఒంటిమీది కొచ్చిన నాకు ఉద్దేశ్యాలు ఉండవా...? అవమానంతో ఉడికిపోయాను.

ఇంట్లో వాళ్ళు ఎప్పటికీ నా మనసు తెలుసుకునే ప్రయత్నం చెయ్యరనిపించి అప్పుడు చెప్పకపోతే ఏదో ఒక నాటికి నాకు తెలియకుండానే వాళ్ళకు నచ్చిన సంబంధం సెటిల్ చేసేస్తారని భయం వేసి మూడేళ్ళుగా అతి రహస్యంగా మూసి ఉంచిన గుప్పెట మెల్లగా తెరిచాను.

'నాకో అబ్బాయంటే ఇష్టం... పెళ్ళంటూ చేసుకుంటే అతణ్ణే చేసుకుంటాను..' ఉపోద్ఘాతం లేకుండా తెగింపుగా అన్నాను.

ఆ క్షణం...

నాకు తెలియలేదు... అది నా జీవితంతో ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటుందని...

ముందు అమ్మ అవాక్కయ్యింది. నాన్న నిశ్చేష్టుడయ్యాడు. ఇంట్లో కాసేపు శ్మశాన నిశ్శబ్దం నెలకొంది.

'ఎవరటా ఆ అబ్బాయి...?' నన్ను తినేస్తున్నట్టు చూస్తూ అడిగింది అమ్మ.

'శ్రీ' తలదించుకుని చెప్పాను.

శ్రీ ఇంట్లో తెలిసుండటంతో నాన్న మాట్లాడలేదు. అమ్మ వేపు చూశారు.

'నేనొప్పుకోను...' హిస్టీరిక్‌గా అరిచింది అమ్మ.

అమ్మ... అంతలా అభ్యంతరం చెప్పటంలో అర్థం లేదనిపించి నాన్న మాట్లాడకపోవటంతో వచ్చిన ధైర్యంతో మరింత మొండిగా అన్నాను.

'అతనంటే నాకిష్టం... పెళ్ళంటూ చేసుకుంటే...

'నోర్మూయ్...' మళ్ళీ వినలేనట్టు అరిచింది అమ్మ.

నాన్న ఇద్దరి మధ్యా జడ్జిలా నిశ్శబ్దంగా ఉన్నారు.

'ప్రేమించటానికి ఆ బొమ్మలేసుకునేవాడు తప్పితే ఇంకెవరూ దొరకలేదే నీకు...?' వ్యంగ్యంగా అంది అమ్మ.

పీజీ చేశాక కాలక్షేపం కోసం ఫైనార్ట్స్‌లో చేరితే అందులో పి.హెచ్‌డీ చేస్తున్న శ్రీ పరిచయమయ్యాడు.

అతడు మంచి కళాభిరుచిగల ఉత్తమ చిత్రకారుడు. ఆ విషయాన్ని యూనివర్శిటీ కూడా గోల్డ్‌మెడల్ ఇచ్చి- నిర్ధారించింది... మనిషి ఎంత నెమ్మదైనవాడో అంత నమ్మకమైన వాడు... అందుకు

## పరిచయం



పూర్తిపేరు శాంతారావు సూరపు. అమ్మనాన్న సావిత్రి, రామమూర్తి. ముప్పయ్యేళ్ళ క్రితం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణంలో జననం. విజయవాడ లయోలాలో డిగ్రీ చదువు.

సాహిత్యాన్ని, జీవితాన్ని చదివింది తక్కువే. దాదాపు నలభై కథలతో వివిధ పత్రికల పాఠకులకు పరిచితం. మొదటికథ 1994లో 'స్వాతి'లో ప్రచురితం. రెండు కథలకు బహుమతినిచ్చి 'ఆంధ్రజ్యోతి' ప్రోత్సాహం.
అమృత్ కిరణ్‌లో ఇది నా రెండవ కథ.

నా కథ (పుణ్యం పురుషార్థం) సాధారణ ప్రచురణకు స్వీకరించినందుకు కృతజ్ఞతలు...!

*శాంతా సూరపు, 21-2, న నేతాజీ స్ట్రీట్, నరసన్నపేట - 532 421, శ్రీకాకుళం జిల్లా.*



మూడేళ్ళగా హద్దులు దాటని పవిత్రమైన మా స్నేహమే సాక్ష్యం.

శ్రీని గూర్చి ఆలోచిస్తూ మౌనంగా ఉండిపోయాను.

'కూటికి గతిలేని వాడు కోటికి పడగెత్తాలని వల విసిరితే అదంతా వలపే అనుకుంటోంది. తప్పితే.. చివరికి అది 'వల-పే'గా పరిణమిస్తుందని తెలుసుకోలేకపోతోంది. ఆ వల'కి ఎంత 'పే' చెయ్యవలసి వస్తుందో అర్థం కావటం లేదు. మనిషైతే ఎదిగింది కాని మెదడు ఎదగలేదు. 'నాన్నతో ఎనలైజింగ్‌గా అంది అమ్మ.

డబ్బు మనుషులపైన వాళ్ళ స్వభావాలపైన చాలా తక్కువ అభిప్రాయాన్నిచ్చినట్టుందామెకు.

శ్రీ మధ్య తరగతి వాడే అయినా బ్రతకటానికి ఏమీలేని వాడుకాదు. ఆ విషయం అమ్మకీ తెలుసు. ముఖ్యంగా ఎవరి డబ్బుతోనో కాళ్ళమీద కాళ్ళు వేసుకుని బ్రతికే మనస్తత్వం కాదు అతడిది. కష్టపడి తన రంగంలో నిష్ణాతుడు కావాలన్న గొప్ప ధ్యేయం ఉన్నవాడు.అతడి పట్టుదల, నిజాయితీ బహుశ అతడివేపు తనను ఆకర్షించేలా చేసిందేమో... అమ్మ అలా కించపరుస్తూ మాట్లాడటాన్ని సహించలేకపోయాను.

'ఆయనకి నీ డబ్బేం అక్కర్లేదు...' రోషంగా అన్నాను.

'మరెలా పోషిస్తాడే... నీ నగ్న చిత్రాలు గీసి బజారులో నిన్ను దిగంబరంగా నిలబెట్టి అమ్ముకుంటాడా...?' తన వాదాన్ని బలపరచుకోటానికి అమ్మ ఎంత మాటైనా అనగలదని అప్పుడే నాకు తెలిసింది.

ఉక్రోషంతో కృంగిపోయాను. కాని వివేకంతో ఆగిపోయాను. అమ్మతో వాదిస్తే శ్రీని ఇంకొంచెం కించపరచటమే అవుతుంది.

'పెళ్ళంటూ చేసుకుంటే అతణ్ణే చేసుకుంటాను... లేకపోతే ఉద్యోగం చేసుకుంటూ ఉండిపోతాను' ఎన్నాళ్ళ గానో నిర్ణయించుకుని ఉండటం వల్ల ఖచ్చితంగా చెప్పేశాను.


నా నిర్ణయంలోని సాంద్రతను చూసి మరోసారి అమ్మ అవాక్కవ్వటం, నాన్న నిశ్చేష్టుడవ్వటం జరిగింది.

చాలా సేపటి తర్వాత నిర్ణయానికొచ్చినట్లు ఇరిటేటింగ్‌గా లేచింది అమ్మ...

'చదువుకున్నావనే కదా నీకీ పొగరు... ఇప్పుడేం చేస్తావో చూస్తాను..' ఆవేశంగా వెళ్ళి నా సర్టిఫికెట్లు ఉన్న ఫైలు అందుకుని అదోరకమైన ఉన్మాదంతో పరపరా చింపేసింది.

నాన్న వాదించబోయారు కాని, అప్పటికే

## ఇన్‌స్పిరేషన్!



అనిల్‌కపూర్ తమ్ముడు సంజయ్‌కపూర్ హీరోగా నటిస్తున్న 'ప్రేమ్' చిత్రం సబ్జెక్ట్ ఏవిటో ఇపుడు బయటపడిపోయింది. ఇది 'పునర్జన్మ' ఇతివృత్తం.

ఇటీవల విడుదలై సూపర్ హిట్టయిన 'కరన్ అర్జున్' కూడా 'పునర్జన్మ'పై ఆధారపడి తయారయిందే!

ఈ విషయమై 'ప్రేమ్' నిర్మాత బోనీకపూర్ మాట్లాడుతూ, 'మేం ఇలాంటి 'పునర్జన్మ'సబ్జెక్ట్ 'ప్రేమ్'కి తీసుకున్నామని రాకేష్ రోషన్‌కి తెలుసు. తెలిసే తన 'కరన్ అర్జున్'ని రూపొందించాడు. పునర్జన్మ కథల మీద నాకే హక్కుందని అనటంలేదు. కానీ మా 'ప్రేమ్' కొంత ఇన్‌స్పిరేషన్ ఇచ్చి ఉండొచ్చు అనుకుంటాను' అంటున్నాడు. సరే బానేవుంది, కరన్ అర్జున్'లా 'ప్రేమ్' హిట్టవుతుందాని?

-మౌర్య.

జరగవలసిన నష్టం జరిగిపోయింది. నా సర్టిఫికెట్లు నాకు తప్పితే నా పెళ్ళి విషయంలో తమకెటూ ఉపయోగపడవన్న సత్యాన్ని ఆ క్షణంలో నిరూపించింది అమ్మ.

ఊహించని ఆ సంఘటనతో కిందపడ్డ సర్టిఫికెట్ ముక్కలు నా కళ్ళలో నీళ్ళతో పాటు గుండె ధైర్యాన్ని చప్పున జార్చేశాయి.

ఆ సంఘటన ఊహించలేదేమో... తన పెద్దరికం నిలబెట్టుకోటానికన్నట్టు బయటకు నడిచారు నాన్న.

నాన్న అలా సమస్యలను తప్పించుకుంటూ ఎస్కేపిస్ట్‌లా తిరగటం నాకెప్పుడూ నచ్చదు... అందుకేనేమో అమ్మ తన ప్రవర్తనలో తప్పొప్పులు చెప్పేవారు లేక తనలో నియంతృత్వపు ధోరణి బాగా పెంచుకుంది.

తనకి ఎవరైనా ఎదురుతిరిగితే మాత్రం అసలు భరించలేదు.

'నేనతనితో లేచిపోతాను... అప్పుడేం చేస్తావ్...? లేని ధైర్యాన్ని కూడగట్టుకుని అన్నాను.

మాట పూర్తి చెయ్యకముందే నా చెంప చెళ్ళుమంది.

'ఆడపిల్లకు స్వేచ్ఛనివ్వాలని చెప్పి మగపిల్లాడిలా పెంచితే ఎవడినో మరిగి తల్లినే ధిక్కరిస్తుందా?' అంటూ ఇంట్లో పనివాళ్ళముందు సీన్ క్రియేట్ చేసింది అమ్మ.

ఆ పనివాళ్ళ పుణ్యమా అని నాపై తలచెడిన అపవాదు ప్రచారమయింది.

ఆవేశం చల్లారేక కాని అమ్మకు తనెంత తప్పుచేసిందీ అర్థం కాలేదు. మానసికంగా నన్ను దిగజార్చి తన త్రోవకు తెచ్చుకోవాలనే ఆలోచనలో పరిసరాలు మరచి మాటజారి నా శీలంపై మాయని మచ్చవేసిందని అర్థమైన అమ్మ ఎక్కడా రాజీ పడలేదు. ఏదో పిచ్చి ధైర్యం... తనకు డబ్బుంది. డబ్బు కొనలేనిదేమిటి...? మానం మంటకలిసిపోయినా మర్యాదను కొనిపెడుతుంది...

ఆరోజు నాకేం తినాలనిపించలేదు. నిద్ర కూడా రాలేదు. ఇంటి నాలుగుగోడల మధ్య నుండి బయట కెళ్ళటానికి ముఖం చెల్లలేదు. ఈ పరిస్థితిని ఎలా దాటాలి...? వెంటనే అన్నిటికీ పరిష్కారం చావు అన్పించింది... కాని నాకు చావాలని కూడా లేదు.. ఏం చెయ్యాలి...?

శ్రీకి పరిస్థితిని తెలియజెప్పాలని చూశాను...

రెండు రోజుల తర్వాత అవకాశం చిక్కింది.

అమ్మ ఏమరపాటుగా ఉండటం చూసి ఇంట్లోంచి బయటపడి ఆటో ఎక్కి శ్రీ రూంకి చేరుకున్నాను.

శ్రీకి పరిస్థితిని వివరించే లోపునే రూం ముందు కారాగింది.

అమ్మ ఒక్కతే లోపలికొచ్చింది.. వస్తూనే శ్రీని చూసి కన్నీళ్ళు పెట్టుకుంది.

"దీన్ని వెనక్కు తీసుకురాకపోతే చేతిలోని విషం మింగుతానని మావారు, నిన్ను తప్పితే మరొకర్ని పెళ్ళాడనని పారిపోయి వచ్చిన మా అమ్మాయి నా పసుపుకుంకుమలు నా నుండి దూరం చేసి దీని నొసట దిద్దుతావో, నవమాసాలు మోసి కనిపెంచినందుకైనా నా పిల్లను నాకు అప్పజెప్పుతావో నీ ఇష్టం"

అక్కడ తన పాత్ర అయిపోయినట్టుగా వెనుతిరిగి వెళ్ళి మళ్ళీ కార్లో కూర్చుంది అమ్మ.

శ్రీ ఆలోచనలో పడ్డాడు.

'శ్రీ నమ్మొద్దు... అంతా అబద్ధం...' ఏదో చెప్పబోయి ఆగి సరే.... నా మాటకూడా విను... ఒక్కసారి నీకోసం గడపదాటిన నేను మళ్ళీ ఆ గడప తొక్కేది నీ దానిగానే..' తేల్చిచెప్పాను.

చాలా సేపటి తర్వాత..

'పద మీ నాన్నగారితో మాట్లాడదాం...' ఓ నిర్ణయానికొచ్చినట్టు అన్నాడు శ్రీ.

'నాన్నదేం లేదు... ఇదంతా అమ్మ డ్రామా...' చెప్పాను.

'మరైతే ఇప్పుడేం చేద్దామని నీ ఉద్దేశ్యం...?' నావేపు చూశాడు శ్రీ.

తనేదో చేస్తాడని వచ్చిన నన్ను తిరిగి సలహా అడుగుతోన్న అతడిని చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు. అయినా నా ఉద్దేశ్యం చెప్పాను.

'నాకు ఇష్టం లేని పెళ్ళి తలపెడుతున్నారని కావాలంటే పోలీస్‌కి రిటెన్‌గా కంప్లయింట్ ఇస్తాను..'

'దానికైనా ముందు మనం ఇప్పుడు మీ అమ్మను దాటి వెళ్ళాలి కదా... తలచుకుంటే నా నుండి నిన్ను బలవంతంగా తీసుకెళ్ళటం మీ వాళ్ళకంత కష్టమేం కాదు. అలా ప్రీప్లాన్డ్‌గా లేకుండానే మీ అమ్మగారు మన దగ్గరకొచ్చారంటావా...?'

అతడు ఆలోచించినంత దూరం నేను ఆలోచించలేకపోయినందుకు తలదించుకున్నాను. మెల్లగా నేను చేసిన తప్పు అర్థమైంది.

బయటకు చెప్పకుండా రిజిస్టర్ మ్యారేజ్ అయినా చేసుకోవలసింది. ఒప్పించగలననుకునే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తెచ్చుకున్నాకైనా బయటకు చెప్పవలసింది..

శ్రీతో పాటు అమ్మ ఎక్కి కూర్చున్న కారెక్కి తిరిగి ఇంటికి చేరాను.

ఇల్లు తుఫాను ముందు వాతావరణంలా ప్రశాంతంగా ఉంది.

ఇంట్లో నాన్న, చిన్నాన్నలు, మామయ్యలు.. అంతా శ్రీని నేరస్థుణ్ణి చూస్తున్నట్లు చూడటం నాకు నచ్చలేదు.

అయిదు నిమిషాలు భారంగా గడిచాయి.

చిన్నమామయ్య పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ని వెంటపెట్టుకు వచ్చాడు. నన్ను కిడ్నాప్ చేసిన నేరానికి శ్రీ అరెస్ట్

## పిచ్చివాడు

ఓ పిచ్చాసుపత్రి అవతల అందరూ గుంపుగా నిలుచుని చెట్టుపైన చూస్తూ ఉంటారు అందులోంచి ఒకతను.

"పాపం ఏమైందో ఆ పిచ్చివాడు అలా ఉరేసుకొని చనిపోయాడు" అన్నాడు.

అంతలో వేరొక పిచ్చివాడు వచ్చి!

"అది కాదండీ వాడు నిన్న రాత్రి ఆ చెరువులో పడి కొట్టుకు పోతూంటే నేను అతణ్ణి కాపాడి ఆ చెట్టు మీద ఆరబెట్టాను."

-ఎ.డి.ప్రసన్న, నిజామాబాద్.

చెయ్యబడ్డాడు.

నాకు నేనుగానే అతడి రూంకి వెళ్ళానన్న నా ఏడుపు అరణ్యరోదనే అయ్యింది.

అదంతా ముందే ఊహించినట్టు శ్రీ భావరహితంగా కదిలాడు.

అటు తర్వాత తొందర తొందరగా నిర్ణయాలు తీసుకోబడ్డాయి...

నా మూడేళ్ళ ప్రేమను సమాధిచేసి మూడు రోజుల్లో మూడు ఫోన్లు, ఆరు టెలిగ్రాంలతో ముచ్చటగా మూడు లక్షలకు మూడు రాష్ట్రాల అవతల సంబంధం సెటిల్ చేసి మూడు నెలల్లో పెళ్ళికి డేట్ ఫిక్స్‌చేసి నన్ను సమిధను చేశారు.

చేతులు మారిన డబ్బు నా నోరు నొక్కేసి మనసు ముక్కలు చేసింది. ఏడవటం మించి మరేం చెయ్యలేని నిస్సహాయస్థితి.

శ్రీ భవిష్యత్తుని బలితీసుకున్న నా ప్రేమ నన్నింకెంతలా వెక్కిరించిందంటే, తాడి తన్నే వాణ్ణి తల తన్నే వాడొకడు చందాన పెళ్ళికి మూడు రోజుల ముందు తెలిసింది... నన్ను పెళ్ళాడబోయే వాడికి అది రెండో పెళ్ళనీ. తాళికట్టిన మొదటి పెళ్ళాంతో కాక, తాళికట్టని అనఫీషియల్ పెళ్ళాంతో అతడికి సత్సంబంధాలున్నాయనీ.

అనుకున్న ముహూర్తానికి ఏమీ జరగనట్టు పీటల మీద కూర్చోబెట్టి మూడుముళ్ళు వేయించి మూడు రాత్రులు అతగాడి దగ్గరికి పడుపు వృత్తికి పంపినట్లు నన్ను పంపింది అమ్మ.

ఈ పోలిక కొందరికి ఎబ్బెట్టుగా ఉండవచ్చు. కాని, అమ్మ ఇలా పంపటం వెనుక ఉన్న ఆలోచన నెమ్మదిగా నా దృష్టికి చేరింది.

అతగాడి నుండి లక్షల్ని తిరిగి రాబట్టటానికి అతడి లక్షలకు వారసుణ్ణి నా కడుపులో ప్రవేశపెట్టుకోవాలి.. అది నాన్న పథకం..

అదొక్కటే కాదు... మొదట్నుండి నా విషయంలో అమ్మ ప్రవర్తన నాన్న ఆలోచనల రిఫ్లక్షనే అని అప్పుడర్థమయింది.

నాన్న మగతనపు నీడలో తన మనుగడకోసం అమ్మ నిర్మించుకున్న పలాయనవాదం.

తన ఉనికిని కోల్పోయి భర్త మూర్ఖత్వానికి ప్రతిబింబంగా లోకం ముందు తను హేయమై, లోకానికి అతడు ఉత్తముడిగా నిర్వచింపబడటానికి తోడ్పడే సహధర్మచారిణి..

ది గ్రేట్ ఎస్కేపిస్ట్‌గా నాన్నను అనుకున్నాను కాని, అసలైన ఎస్కేపిస్ట్ అమ్మ అనేది అప్పటి వరకూ గుర్తించలేకపోయాను.

అటు తర్వాత నా కాపురం మూణ్ణెళ్ళ ముచ్చటగా మాత్రమే సాగింది. అతడికి నా ప్రేమ వ్యవహారం తెలియటంతో నెమ్మదిగా కోల్డ్‌వార్ ప్రారంభమైంది.

ప్రెగ్నెంట్ నన్న సాకుతో నన్ను అతడికి దూరంగా ఉంచి సమస్యను ఒడుపుగా పరిష్కరిద్దామనుకున్న కొద్దీ అది మరింత జటిలం కావటంతో మళ్ళీ అతగాడి దగ్గరికి నన్ను పంపకుండా తమ దగ్గరే ఉంచుకున్నారు అమ్మానాన్నా.

అందులో వాళ్ళస్వార్థం ఉంది..

నాపై పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్ సరిపడ్డే వాళ్ళకి కావల్సిన ప్రాడక్ట్‌ని ఉత్పత్తి చేసిచ్చే యంత్రాన్ని నేను... వాళ్ళ దృష్టిలో.

నా పరిస్థితికి నాకే జాలేసింది...

నేనో మనిషిగా గుర్తింపబడి నా మనసుకు విలువ లభించేదెప్పుడు...?

రేప్ తప్పనప్పుడు ఆనందంగా అనుభవించమని కాళిదాసో, శ్రీనాథుడో, షేక్స్‌పియరో ఎవరో చెప్పారు. అయితే నాకు జరిగిన రేప్ నా అంగానికే కాదు. అంతరంగానికూడా..

బెడ్ మీద నుండి స్ట్రెచర్‌పైకి మారుస్తున్నప్పుడు ఎనస్తీషియా ఇచ్చారు.

తొమ్మిది నెలలుగా మోస్తోన్న ఓ ప్రాణిని బయటికి తప్పించడానికి డాక్టర్లు సిద్ధమయ్యారు.. నేను స్పృహ తప్పటానికి ముందు నాలో కదలిన భావం ఒక్కటే...

నేను ఉత్పత్తి చేసే ప్రాడక్ట్ ఫెయిల్ (ఆడపిల్ల) అయితే.. క్వాలిటీ కోసం మళ్ళీ అతగాడి దగ్గరికి మరో మానభంగం కోసం నన్ను ప్రిపేర్ చేస్తుందేమో అమ్మ.★


-శాంతా సూరపు
21-2 నేతాజి వీధి
నర్సన్నపేట-532 421
శ్రీకాకుళం- జిల్లా.





బి.ప్రతిభా భాస్కర్.కేరాఫ్:బి.ఉమాభాస్కర్. ది ఎన్.ఎస్.ఎఫ్.సి.స్టోర్స్. ఎల్.ఏ.జి.వింగ్, శక్కర్‌నగర్. ,బోధన్-503 180.